:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(10.10.2020)**

**01.** పల్లవి : రామ రామచంద్ర రాఘవ । రాజీవ లోచన రాఘవ ।
సౌమిత్రి భరత శత్రుఘ్నుల తోడ । జయమందు దశరథ రాఘవ ॥ ॥ రామ ॥

**02.** చరణం : శిరసు కూకటుల రాఘవ । చిన్నారి పొన్నారి రాఘవ ।
గరిమన వయసున తాటకి జంపిన కౌసల్యా నందన రాఘవ ।
అరిది యజ్ఞముగాచు రాఘవ । అట్టే హరువిల్లు విరిచిన రాఘవ ।
సిరులతో జనకుని ఇంటను జానకి చెలగి పెండ్లాడిన రాఘవ ॥ ॥ రామ ॥

**03.** చరణం : మలయునయోధ్యా రాఘవ । మాయా మృగాంతక రాఘవ ।
చెలగి చుప్పనాతి గర్వమడచి దైత్యసేనల చంపిన రాఘవ ।
సొలసి వాలిజంపి రాఘవ । దండి సుగ్రీవునేలిన రాఘవ ।
జలధి బంధించిన రాఘవ । లంక సంహరించిన రాఘవ ॥ ॥ రామ ॥

**04.** చరణం : దేవతలు చూడ రాఘవ । నీవు దేవేంద్రు రథమెక్కి రాఘవ ।
రావణాదులను జంపి విభీషణు రాజ్యమేలించిన రాఘవ ।
వేవేగ మరలి రాఘవ । వచ్చి విజయ పట్టమేలి రాఘవ ।
శ్రీ వేంకటగిరి మీద అభయములు చెలగి మాకిచ్చిన రాఘవ ॥ ॥ రామ ॥

\- - -